చరిత మరువని ఘనత

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని మంగళవారం తిరుపతి.. చంద్రగిరి నియోజకవర్గాల్లోని వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. సంక్షేమ ప్రదాత విగ్రహాలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు.. అన్నదాతలు.. అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్షీరాభిషేకాలు చేసి జోహార్లర్పించారు. పేదలకు అన్నదానాలు చేపట్టారు. రక్తదానం చేసి మహానేతకు అంజలి ఘటించారు. కేక్‌లు కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. దివికేగిన బడుగుల బాంధవుడు స్మరించుకుని ప్రేమాభిమానం చాటుకున్నారు.

- వాడవాడలా వైఎస్సార్ జయంతి
- దివంగత నేతకు ఘన నివాళి
- మహనీయునికి జోహార్లర్పించిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు


కేక్ కట్ చేస్తున్న భూమన, పక్కన ఎమ్మెల్సీ సిపాయి, మేయర్ శిరీష, అభినయ్‌రెడ్డి తదితరులు

తిరుపతి సిటీ/ తిరుపతి మంగళం/ తిరుపతి అర్బన్/ తిరుపతి రూరల్/ చంద్రగిరి/ పాకాల/ భాకరాపేట/ రామచంద్రాపురం : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.

- తిరుపతి రూరల్ మండలంలో వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, నేతలు ముచ్చేలి ధరణీకుమార్ రెడ్డి, ముచ్చేలి కిరణ్‌కుమార్‌రెడ్డి, దామినేటి కేశవులు, పరంధామరెడ్డి, మూలం చంద్రమోహన్‌రెడ్డి, చెంచుమోహన్ యాదవ్, విడుదల మాధవరెడ్డి, శశిధర్‌రెడ్డి, జంపాల సాయిరాయల్, అవిలాల లోకనాథరెడ్డి, చిన్నియాదవ్, చెరుకుల జనార్దన్ యాదవ్, హరికృష్ణారెడ్డి, మల్లారపు శ్రీరాములు, మొక్కల భారతి, యశోదమ్మ, నాగ భూషణమ్మ, మన్నూరు శివ, సెల్వం, బుజ్జి, మహేంద్ర, రాజ, గంగాయాదవ్, మురళి, మునెయ్య, రవి, ప్రకాష్ రెడ్డి, నరేష్‌రెడ్డి, ప్రసాదరెడ్డి, జయచంద్రారెడ్డి, మల్లారపు వాసు, మల్లారపు రమణ పాల్గొన్నారు.
- ఎస్వీయూలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. హరిప్రసాద్‌రెడ్డి, డీజే సుధీర్ కుమార్ రెడ్డి, అమరనాథ్‌రెడ్డి, కిషోర్ దాస్, పసల సదాశివ, మబ్బు నరేష్ కుమార్, ముణి కుమార్‌పాల్గొన్నారు.
- పాకాల ఆర్టీసీ బస్‌స్టాండ్ వద్ద వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు. చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి చేతుల మీదుగా కట్‌చేసి పంచిపెట్టారు. నేతలు నంగా నరేష్‌రెడ్డి, ఎస్ఆర్ జయదేవ్‌నాయుడు, కపిలీశ్వర్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, మునిరత్నంరెడ్డి, రహీం, పవన్‌కుమార్, రమేష్, చంటి, జగన్నాథరెడ్డి, కళావతి, గౌతమి, నాజున్నిసా, సునీత, నాని, వనజ, మధు తదితరులు పాల్గొన్నారు.
- మంగళంలోని బీటీఆర్ కాలనీ వద్ద వైఎస్సార్ జయంతి నిర్వహించారు. సుమారు 500 మందికి చికెన్ బిరియానీ పంచిపెట్టారు. నేతలు చిలమంద మునికృష్ణ, గుండ్రాజు శివశంకర్‌రాజు, ప్రళయకావేరి నారాయణరెడ్డి, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.
- రామచంద్రాపురం మండలంలో ఊరూరా వైఎస్సార్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.
- చంద్రగిరిలోని టవక్లాక్ కూడలి వద్ద వైఎస్సార్‌కు పుష్పాంజలి ఘటించారు. పేదలకు అన్నదానం చేశారు. నేతలు కొటాల చంద్రశేఖర్ రెడ్డి, హేమేంద్ర కుమార్ రెడ్డి, కుసుమ కుమారి పాల్గొన్నారు.
- చిన్నగొట్టిగల్లులో వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నేతలు సింహాల మోహన్, భాస్కర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బావాజాన్, కొండారెడ్డి, ముని రామ్, షాబాద్, మనోహర్, విజయకుమార్ , దినేష్ రెడ్డి, బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.
- ఎర్రావారిపాళెం మండలం నెరబైలులో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. నేతలు నాగార్జునరెడ్డి, నాగేశ్వరరావు, సునీల్, సన్నీ, బబ్లు, బాలాజీ, హరినాథరెడ్డి, దేవేంద్ర, రమేష్, రమణారెడ్డి, వెంకటరామిరెడ్డి, లక్ష్మీరెడ్డి, మదనమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.
- తిరుపతి ఆర్డీఓ కార్యాలయ సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు చిట్టిబాబు ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు.
- వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఎస్వీయూలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. నేతలు ప్రేమ్‌కుమార్, కొండ యుగంధర్, ముని, మహేష్, లిఖిత్, పవన్, మధు, లోహిత్ పాల్గొన్నారు.


ఎర్రావారిపాళెంలో..


చిగురువాడలో


పేరూరులో..


ఎస్వీయూలో..


మంగళంలో..


నెన్నూరులో..


లింగేశ్వరనగర్‌లో అన్నదానం చేస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి


చిన్నగొట్టిగల్లులో..


కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

క్లుప్తంగా

ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ


ఆహ్వాన పత్రికను విడుదల చేస్తున్న వీసీ, రిజిస్ట్రార్

తిరుపతి సిటీ : ఎస్వీయూ పూర్వ విద్యార్థుల సంఘం సహాయ సహకారాలతో ఇంజినీరింగ్ విద్యార్థినుల సౌకర్యార్థం వర్సిటీలో నిర్మిస్తున్న హాస్టల్ భవనాన్ని ఆగస్టు 15వ తేదీన ప్రారంభించనున్నారు. మంగళవారం ఈ మేరకు వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు ఆహ్వాన ప్రతికను ఆవిష్కరించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయంతో వసతి భవనం పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. రూ.16కోట్ల వ్యయంతో 500మంది విద్యార్థినులకు ఆధునిక వసతి కల్పించనున్నట్లు తెలిపారు. భవనానికి శ్రీ పద్మావతి మహిళా హస్టల్ అనే పేరు పెడుతున్నట్లు వెల్లడించారు. ప్రిన్సిపల్ శ్రీనివాసులు, పూర్వ విద్యార్థుల కమిటీ నుంచి ప్రొఫెసర్ దామోధర్ రెడ్డి, ప్రొఫెసర్ కేఎం భాను, ఆచార్య హేమ పాల్గొన్నారు.

వేలం వాయిదా

తిరుపతి తుడా : వినాయక సాగర్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, దుకాణాల బహిరంగ వేలాన్ని అనివార్య కారణాలతో వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ మౌర్య తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ వినాయక సాగర్ పార్కు ప్రవేశ రుసుం, పార్కింగ్‌వసూలు చేసుకునే హక్కులు, గేమ్ జోన్ నిర్వహణకు, కరకంబాడి మెయిన్ రోడ్డులో బొంతాలమ్మ గుడి వద్ద షాపింగ్ కాంప్లెక్స్‌లోని రెండో అంతస్తు, ఇందిరా మైదానంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నెలసరి రుసుములు వసూలు చేసుకునేందుకు వేలం నిర్వహించాల్సి ఉందన్నారు. తర్వాత వేలం చేపట్టే తేదీని త్వరలోనే ప్రకటిస్తామని వెల్లడించారు.

సైన్స్ సెంటర్‌లో చిత్రలేఖనం పోటీ


విద్యార్థినికి జ్ఞాపిక అందిస్తున్న అతిథులు

తిరుపతి అన్నమయ్యసర్కిల్ : తిరుపతిలోని ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలో మంగళవారం ఎంఎస్ స్వామినాథన్ - ఇండియన్ గ్రీన్ రెవల్యూషన్ ఇతివృత్తంతో చిత్రలేఖనం పోటీలు చేపట్టారు. అనంతరం భారతీయ హరిత విప్లవం - వ్యవసాయంపేరుతో ఓపెన్ హౌస్ క్విజ్ పోటీ నిర్వహించారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు జ్ఞాపికలు బహూకరించారు. డాక్టర్ వి. రాజగోపాల్, శ్రీనివాస నెహ్రూ పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ సీజ్

చంద్రగిరి : తమిళనాడుకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను పనపాకం టోల్‌ప్లాజా వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్ నాగప్పను అదుపులోకి తీసుకున్నారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల: తిరుమల శ్రీవారిని మంగళవారం పలువురు ప్రముఖులు సేవించుకున్నారు. వీరిలో రేమండ్స్ అధినేత గౌతమ్ సింఘానియా, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఐపీఎస్ అధికారి బిందు మాధవ్ ఉన్నారు.

టీటీడీ భూమిని పర్యాటకానికి ఇవ్వొద్దని వినతి

తిరుపతి అన్నమయ్యసర్కిల్ : టీటీడీ భూమిని పర్యాటక శాఖ కేటాయించవద్దని తిరు క్షేత్రాల రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మా ఓంకార్ కోరారు.మంగళవారం ఈ మేరకు టీటీడీ ఈఓ శ్యామలరావుకు వినతి పత్రం సమర్పించారు. నేతలు నీలకంఠ, సురేష్ నాయక్, అశోక్ పాల్గొన్నారు.

అనధికార తట్టలకు సహకారం

తిరుమల : తిరుమలలో ఇటీవలే వరాహస్వామి అతిథిగృహం వద్ద, డీఎన్‌సీ రోడ్డులో ఏర్పాటు చేసిన అనధికార తట్టలను టీటీడీ అదనపు ఈవో తొలగించారు. అయితే నాలుగురోజుల క్రితం వరాహస్వామి అతిథిగృహం వద్ద, అన్నదాన సత్రం పక్కన మరో 21 మంది అనధికారిక హాకర్లకు తట్టలు పెట్టేందుకు టీటీడీ పంచాయతీ, రెవెన్యూ అధికారులు సహకరించారు. కూటమి నేతల పైరవీలకు లొంగిపోయి వరాహస్వామి అతిథిగృహం సమీపంలో తట్టలు పెట్టుకునేందుకు నలుగురికి స్థలం కేటాయించారు. మరో 17 తట్టలకు టీటీడీ రెవెన్యూ పంచాయతీ కార్యాలయంలో డిప్ పద్ధతిలో దుకాణాలు పెట్టించేందుకు అనధికార సిప్పులు మంజూరు చేశారు. దీనిపై టీటీడీ చైర్మన్, ఈవో తీవ్రంగా స్పందించారు. వెంటనే ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాల్సిందిగా సీవీఎస్ఓ కేవీ మురళీకృష్ణను ఆదేశించారు.

పరిపూర్ణం.. జ్యేష్టాభిషేకం


ఊరేగుతున్న దేవదేవేరులు

తిరుపతి కల్చరల్ : శ్రీగోవిందరాజస్వామి వారి ఆలయంలో మంగళవారం స్వామివారికి కవచ సమర్పణతో జ్యేష్టాభిషేక మహోత్సవం పరిపూర్ణమైంది. అనంతరం ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం ఉభయ దేవేరీ సమేతంగా స్వామివారు మాడ వీధుల్లో విహరించారు. కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఈఓ శాంతి, ఏఈఓ మునికృష్ణారెడ్డి పాల్గొన్నారు.

టీచింగ్ అసిస్టెంట్లను తొలగించొద్దని వినతి


వీసీకి వినతి పత్రం అందిస్తున్న విద్యార్థి సంఘాల నేతలు

తిరుపతి సిటీ : ఎస్వీయూలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న టీచింగ్ అసిస్టెంట్లను తొలగించవద్దని అఖిలపక్ష విద్యార్థి సంఘాల నేతలు కోరారు. మంగళవారం ఈ మేరకు వీసీ అప్పారావుకు వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అభివృద్ధిలో రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా టీచింగ్ అసిస్టెంట్ల పాత్ర ఉందన్నారు. రాష్ట్రంలో 2007 తర్వాత శాశ్వత అధ్యాపకుల నియామకాలు జరగలేదని, అప్పటి నుంచి సుమారు 20ఏళ్లుగా తాత్కాలిక అధ్యాపకులే పాఠ్యాంశాలు బోధిస్తున్నారని వెల్లడించారు. ఇప్పుడు వారిని తొలగిస్తే కుటుంబాలు రోడ్డుపాలవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. పలు కోర్సులలో అడ్మిషన్ల సంఖ్య తక్కువగా ఉందనే నెపంతోఅధ్యాపకులను తొలగించాలనుకోవడం దారుణమన్నారు. వైఎస్సాఆర్‌సీపీ విద్యార్థి విభాగం ఎస్వీయూ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, బీడీవీఎస్ అధ్యక్షుడు యుగంధర్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి లోకేష్, విద్యార్థి హక్కుల సంఘం కార్యదర్శి మునుస్వామి, నేతలు మహేష్, పవన్, లిఖిత్, హేమ పాల్గొన్నారు.

పకడ్బందీగా చెత్త సేకరణ


రామానుజపల్లెలో చెత్త సేకరణను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ రవికుమార్ నాయుడు

తిరుపతి రూరల్: మండలంలోని రామానుజపల్లెలో ఇంటింటా చెత్త సేకరణ పనులను మంగళవారం ఉదయం జెడ్పీ సీఈఓ రవికుమార్ నాయుడు ఆకస్మికంగా పరిశీలించారు. ఇంటింటికీ పంపిణీ చేసిన చెత్త బుట్టలను వాడుతున్నారా..? ప్లాస్టిక్ కవర్లలో చెత్తను తీసుకువస్తున్నారా..? ఇత్యాది వాటిని ఆయన పరిశీలించారు. గ్రామ మహిళలతో మాట్లాడారు. తడి చెత్త, పొడి చెత్తలను వేర్వేరుగా తీసుకువచ్చి చెత్త సేకరణ సిబ్బందికి ఇవ్వాలని, మురుగు కాలువల్లో ప్లాస్టిక్ కవర్లను వేయరాదన్నారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామచంద్ర, డిప్యూటీ ఎంపీడీఓ దయాసాగర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పేరెంట్స్..టీచర్ల మీటింగ్ తప్పనిసరి

పాకాల : ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఈ నెల 10వ తేదీన తప్పనిసరిగా పేరెంట్స్, టీచర్ల మీటింగ్‌ను నిర్వహించాలని ఎంఈఓ బాబ్జీ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికలు పంపించాలని కోరారు.

ప్రజాక్షేత్రంలోకి బాబు మోసాలు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న భూమన అభినయ్‌రెడ్డి తదితరులు

తిరుపతి మంగళం : చంద్రబాబు మోసాలను ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్లనున్నట్లు వైఎస్సార్‌సీపీ తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం పద్మావతిపురంలోని పార్టీ కార్యాలయంలో రీకాల్ చంద్రబాబు మోసాల మేనిఫెస్టో పోస్టర్ ఆవిష్కరించారు. అందులోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసుకోవాలని నేతలు, కార్యకర్తలకు సూచించారు. అభినయ్ మాట్లాడుతూ అధికారం చేపట్టి ఏడాది గడిచినా ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను చంద్రబాబు మోసం చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు ఏదైనా చెస్తానని ష్యూరిటీ ఇచ్చారంటే అది గ్యారంటీగా మోసమేననే విషయం గ్రహించాలని సూచించారు. గత ఎన్నికల్లో జగనన్న కంటే రెండింతలు సంక్షేమ పథకాలు అందిస్తానంటూ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. అధికారం కోసం అయినవాళ్లకే వెన్నుపోటు పొడిచిన దుర్మార్గుడు చంద్రబాబు అని వెల్లడించారు. జగనన్న పాలనలో ప్రతిపేదవాడి ముంగిటకే సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. జగనన్న సంక్షేమ పాలనను కాదని కూటమికి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను మోసం చేయాలని ఎలా అనిపించింది చంద్రబాబు అని ప్రశ్నించారు. చంద్రబాబు మోసాలను ఎండగట్టి, ఇచ్చి హామీలను గుర్తు చేసేందుకే కూటమి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళదామని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ నగర అధ్యక్షుడు మల్లం రవిచంద్రారెడ్డి, కార్పొరేటర్లు ఆదం రాధాకృష్ణారెడ్డి, పుల్లూరు అమరనాథ్‌రెడ్డి, తమ్ముడు గణేష్, టౌన్‌బ్యాంక్ డైరెక్టర్లు మహ్మద్ ఖాసిమ్, కడపగుంట అమరనాథ్‌రెడ్డి, జ్యోతిప్రకాష్, నేతలు అజయ్‌కుమార్, దొడ్డారెడ్డి మురళీరెడ్డి, పడమటి కుమార్, రూపేష్‌రెడ్డి, మురళీ, సుబ్బు, సుధాకర్ పాల్గొన్నారు.

భారత్‌బంద్‌కు విద్యార్థుల మద్దతు


తీర్మానం చేస్తున్న విద్యార్థి సంఘాల నేతలు

తిరుపతి సిటీ : ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలు చేపట్టిన భారత్ బంద్‌కు మద్దతు పలుకుతున్నట్లు విద్యార్థి సంఘాలు వెల్లడించాయి. మంగళవారం ఈ మేరకు ఎస్వీయూ ప్రకాశం భవన్ ఎదుట ఏకవాఖ్య తీర్మానం చేశాయి. అనంతరం సంఘాల నేతలు మాట్లాడుతూ లేబర్ కోడ్లతో శ్రమశక్తిని కార్పొరేట్‌లకు కేంద్ర ప్రభుత్వం అమ్ముతోందని మండిపడ్డారు. కార్యక్రమంలో నేతలు అక్బర్, రవి, ఉదయ్ కుమార్, ప్రవీణ్, చిన్న, లోకేష్, శివ బాలాజీ, మహేంద్ర నాయక్, శివ శంకర నాయక్, భార్గవ్ సాయి, తిరుమలేష్, యోగి, తేజ,శివ, హరి కృష్ణ పాల్గొన్నారు.

ఆర్టీసీ అభివృద్ధికి కలసి పనిచేద్దాం


డీపీటీఓ జగదీష్‌తో ఈయూ నేతలు

తిరుపతి అర్బన్ : ఆర్టీసీ అభివృద్ధికి అందరం కలసి పనిచేద్దామని డీపీటీవో జగదీష్ కోరారు. మంగళవారం ఆయనను ఆర్టీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నేతలు కలిశారు. జగదీష్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక నగరమైన తిరుపతి జిల్లా రాష్ట్రంలోనే కీలకమైందన్నారు. రాబడిలోనూ ప్రథమస్థానంలో ఉందని వెల్లడించారు. ఇలాగే జిల్లాను ముందువరుసలో నిలిపేందుకు సమష్టిగా కృషి చేద్దామని సూచించారు. కార్యక్రమంలో ఈయూ నేతలు ,ఆవుల ప్రభాకర్, అర్జున్, ఈఆర్ కుమార్, మురగమ్మ, సత్యనారాయణ, జీఆర్ చంద్ర, మస్తాన్, సతీష్ నాయుడు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం


మాట్లాడుతున్న న్యాయమూర్తి

తిరుపతి లీగల్: ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరముందని తిరుపతి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి విజయసారథిరాజు తెలిపారు. మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలోని కోర్టు హాల్‌లో జాగృతి సభ్యులతో సమావేశం నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కల్పిస్తే సమస్యలను ప్రజలే పరిష్కరించుకుంటారని వెల్లడించారు. తహసీల్దార్ సురేష్ బాబు, డీఎస్పీ లత, ఎంపీడీఓ రామచంద్ర పాల్గొన్నారు.

బీజేపీ విధానాలను ఎండగడతాం : నారాయణ

తిరుపతి కల్చరల్ : బీజేపీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ స్పష్టం చేశారు. మంగళవారం గంధమనేని శివయ్యభవన్‌లో ఆయన మాట్లాడుతూ ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న కేంద్రప్రభుత్వ వైఖరిని వివరించి ప్రజలను చైతన్యవంతం చేస్తామని తెలిపారు. బీజేపీ తోకపట్టుకొని రాష్ట్రంలో టీడీపీ, జనసేన అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. కరెంట్ చార్జీలు పెంచి ప్రజలపై పెనుభారం మోపారని మండిపడ్డారు. మామిడి రైతులను దగా చేశారని ఆరోపించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బంగారుపాళ్యం పర్యటనలో రైతుల గోడు విని ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. సమావేశంలో సీపీఐ నేతలు రామానాయుడు, శివారెడ్డి, మురళి, చిన్నం పెంచలయ్య, విశ్వనాథ్ పాల్గొన్నారు.

సమ్మెకు సహకరిస్తాం


కరపత్రాలను పంచుతున్న కార్మికులు

తిరుపతి తుడా : కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేసేందుకు యత్నిస్తున్న కేంద్రంలోని కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు బుధవారం నిర్వహించనున్న జాతీయ సమ్మెకు పూర్తిగా సహకరిస్తామని ఏఐటీయూసీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టా మహేంద్ర తెలిపారు. మంగళవారం ఈ మేరకు రుయా ఆస్పత్రి ఆవరణలో కార్మికులతో కలసి జాతీయ సమ్మె కరపత్రాలను పంచిపెట్టారు.

నోటీస్ బోర్డు

- తుమ్మలగుంటలోని కేవీఎస్ స్పోర్ట్స్ పార్క్‌లో ఉదయం 8.30 నుంచి అంధుల రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్, సాయంత్రం 4 గంటలకు విజేతలకు బహుమతుల ప్రదానం.
- అప్పలాయిగుంటలోని శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం 8 గంటలకు అష్టోత్తర శత కలశాభిషేకం.
- సార్వత్రిక సమ్మెలో భాగంగా ఉదయం 10 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం నుంచి నాలుగు కాళ్ల మండపం వరకు కార్మికుల ర్యాలీ. బాలాజీ కాలనీలోని పూలే విగ్రహం వద్ద నిరసన.
- కచ్చపి ఆడిటోరియంలో తుడా పరిధిలోని పంచాయతీ కార్యదర్శులకు ఉదయం 10.30 గంటల నుంచి అవగాహన సదస్సు
- అండర్ డ్రైనేజీకి సంబంధించి విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కుర్రపాటి రామ చంద్రనగర్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం.
- అర్బన్ తహసీల్దార్ కార్యాలయ సమీపంలోని శ్రీపద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఉదయం 9 గంటలకు శత కలశాభిషేకం.
- శ్రీకపిలేశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సవాల్లో భాగంగా ఉదయం 10.30 పూర్ణాహుతి, కలశోద్వాసన, పవిత్ర సమర్పణ, సాయంత్రం 6 గంటలకు పంచమూర్తుల పురవీధి ఉత్సవం.

దుకాణాల తనిఖీ

తిరుపతి క్రైమ్: జిల్లాలోని స్కూలు, కాలేజీల వద్ద నిర్వహిస్తున్న దుకాణాలను పోలీసులు మంగళవారం తనిఖీ చేశారు. ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు చేపట్టిన తనిఖీల్లో గుట్కా, సిగరెట్లు ఇతర నిషేధిత వస్తువులు అమ్ముతున్నట్లుగా గుర్తించారు. ఈ క్రమంలో పలువురు దుకాణదారులకు జరిమానా విధించారు.

తిరుమలలో భక్తుల ఘర్షణ

తిరుమల: తిరుమల ఎంబీసీలోని గదుల కేటాయింపు కేంద్రం వద్ద భక్తుల మధ్య మంగళవారం గొడవ జరిగింది. వివరాలు.. విజయవాడకు చెందిన రవిప్రసాద్, తిరుపతికి చెందిన ఓ ఇంటర్ విద్యార్థి గదుల కోసం ఎంబీసీ విచారణ కేంద్రానికి వచ్చారు. క్యూలో ఇరువురికీ వాగ్వాదం రావడంతో విద్యార్థి రాయితో రవిప్రసాద్‌ను కొట్టాడు. దీనిపై సమాచారం అందుకున్న తిరుమల టూటౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థిని అదుపులోకి తీసుకున్నారు.

IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) OF CHITTOOR
I.P.No.26 of 2024

Between
1.Puthalpattu Babu,
2)Puthalpattu Varalakshmi ....Petitioner
And:
K.Munirathram Yadav & 26 others ... Respondents

GENERAL NOTICE TO THE RESPONDENTS No.1 to 26

To:
R-1)K.Munirathnam Yadav, S/o Siddulaiah Yadav, R/at Pudipatla Village & Post,Tirupati Rural Mandal, Tirupati District.
R-2) M.Krishnadasu, S/o M.Chengaiah, R/at Bank Colony Pudipatla Village & Post,Tirupathi Rural, Tirupati Dist.
R-3)Nagamani, W/o A. Srinivasulu, R/at Cherlopalli Village & Post, Tirupati Rural Mandal, Tirupati District.
R-4)C.Nagaraju,S/o Ashok,R/at Gandhipuram Village, Perumallapalli Post, Tirupati Rural Mandal, Tirupati Dist.
R-5)E.R.Munirathnam Naidu, H/o Sumathi, R/at Cherlopalli Village, Pudipatla Post, Tirupati Rural Mandal, Tirupati District.
R-6) A.Shekhar, S/o Arjunaiah,R/at N.T.R. Colony, Peruru Village & Post,Tirupati Rural Mandal,Tirupati Dist.
R-7) K.Chandrasekharaiah,S/o K.Subbaiah, R/at Pudipatla Village & Post, Tirupati Rural Mandal, Tirupati District.
R-8) K.Rajyalakshmi, W/o Annaiah, R/at Sunil Tower, Pudipatla Village & Post,Tirupati Rural Mandal,Tirupati Dist.
R-9)Sankar Naidu,S/o not known,R/at Cherlopalli Village & Post, Tirupati Rural Mandal, Tirupati District.
R-10)Murali Naidu, S/o Danush Naidu, R/at Pudipatla Village & Post, Tirupati Rural Mandal, Tirupati District.
R-11)Mohan Reddy, S/o Gangi Reddy, R/at Perumallapalli Village & Post, Tirupati Rural Mandal,Tirupati Dist.
R-12)Amaramma, W/o K.K.Naidu, R/at Cherlopalli Village & Post, Tirupati Rural mandal, Tirupati District.
R-13)M.Tirupati Reddy, S/o Venkata Reddy, R/at Cherlopalli Village & Post, Tirupati Rural mandal, Tirupati District.
R-14)M.Anjaneyulu, S/o Rangaiah, R/at Pudipatla Village & Post, Tirupati Rural Mandal, Tirupati District.
R-15)Ravi, S/o G.Rangaiah, R/at Perumallapalli Village & Post, Tirupati Rural Mandal, Tirupati District.
R-16) Venkatesh, S/o Gajji Venkaiah, R/at S.V.B. Bricks, Pudipatla Village & Post, Tirupati Rural Mandal, Tirupati District.
R-17)P.Indra,W/o Vasu Naidu, R/at NTR Colony, Peruru Village & Post, Tirupati Rural Mandal, Tirupati Dist.
R-18)B. Prasad, S/o B.Guravaiah Yadav, R/at Pudipatla Village & Post, Tirupati Rural Mandal, Tirupati District.
R-19) Munikrishnaiah,S/o Ramakrishna, R/at Pudipatla Village & Post, Tirupati Rural Mandal, Tirupati District.
R-20)Chengama Naidu, S/o Errama Naidu, R/at Cherlopalli Village, Pudipatla Post, Tirupati Rural Mandal, Tirupati District.
R-21)G. Srinivasulu, S/o G.Ganesh, R/at Pudipatla Village & Post, Tirupati Rural Mandal, Tirupati District.
R-22) Hemanth Kumar, S/o Peddabba, R/at Cherlopalli Village, Pudipatla Post, Tirupati Rural Mandal, Tirupati District.
R-23)C.Jagannadhan, S/o Munikrishnaiah R/at C/o General Store, Rajakula Colony, Tirupati Rural, Tirupati District.
R-24) A.Ramanamma, W/o Bhaskar Naidu, R/at Pudipatla Village & Post, Tirupati Rural Mandal, Tirupati District.
R-25) Krishna Reddy, S/o Munikrishna Reddy, R/at Perumallapalli Village & Post, Tirupati Rural Mandal, Tirupati District.
R-26) M.Harish, S/o Ravi, R/at Chigarapalli Village, Kothakota Post, Puthalpattu Mandal, Chittoor District.

Sir/Madam, Please take notice that the above named petitioner filed the above Insolvency Petition as against all you to declare him as an insolvent and the above case is posted to **31-07-2025** for your appearance, please be present either in person or through your advocate and to file your objections if any on the said date at about **10.30 a.m.**, failing which the above matter is decided in your absence as exparte.

Place: Chittoor, Sd/ **G.B.PRASANNA**
Date:08-07-2025 Advocate for petitioner